ప్రచురణ తేదీ : 06-24-2019 రచయిత పేజీని సమర్పించినవారు:______

# బేతవోలు రామబ్రహ్మం

## భవభూతి ఉత్తర రామచరితమ్

ఇది రామచంద్రుని కథ. సీతా పరిత్యాగం చేశాక, అతడు వ్యక్తిగా అనుభవించిన మనోవ్యథ కథ. ఒక ధర్మభీరుని కథ. బాధ్యత గల పాలకపదవిలో ఉండే సత్త్వవతుడికి వ్యక్తి జీవితమూ, అధినాయక జీవితమూ సంఘర్షించడం తప్పనిసరి. ఇదే రామచంద్రుని వ్యక్తిగత జీవితాన్ని బాధించినదీ, తీవ్ర విమర్శకు గురిచేసినదీని! సాధారణ ధర్మంగా మనుషులందరూ తాము "విలువలు"గా భావించే నైతిక సూత్రాలతోనే ఇతరులను – మరీ ముఖ్యంగా అధినాయకులను నియంత్రించే ప్రయత్నాలు సర్వకాలాలలోనూ చేస్తూనే ఉంటారు. యుగధర్మాలతో పాటు ధర్మ ప్రతినిధులు కూడా ఈ సందర్భంగా గట్టి పట్టుదలతో ఉంటారు. ప్రభువు ప్రజలను క్రమశిక్షణలో ఉంచాలి. తాను క్రమశిక్షణతో జీవించాలి. ఎందుకు? పాలకుడు నిత్య జాగరూకుడై ఉండాలి. వ్యక్తిగత రాగద్వేషాలకు గాని, సుఖదుఃఖాలకు గాని ఈ "కరుకైన" ధర్మ సందర్భంలో పరిగణన ఉండదు. ఏ కాలపు, ఏ ప్రజాపాలన వ్యవస్థలోనైనా నీతిమంతుడు, ధర్మబద్ధుడు అయిన వ్యక్తి సమూహాభిప్రాయానికి తలవంచక తప్పదుగాక తప్పదు. రామచంద్రుడు త్రేతాయుగంలో సైతం తలవంచక తప్పలేదు.

రామచంద్రునిలోని సీతాప్రేమికునికి, పాలకునికి జరిగిన మానసిక ఘర్షణను విశ్లేషించి చూపించడానికే, మహాకవి భవభూతి వాల్మీకి రామాయణోత్తర కాండలోని కథామూలాన్ని గ్రహించి, ఈ దిశగా అవసరమైన అదనపు ఘటనలను కల్పించి, ఏడంకాల రసవన్నాటకంగా రచించాడు. దానికి ఇప్పుడు తెలుగు వ్యాఖ్యను సరళ వ్యావహారిక భాషలో సర్వులకూ ఆమోదయోగ్యంగా సమకూర్చారు శ్రీ **బేతవోలు రామబ్రహ్మం** గారు.

వ్యాఖ్యానమంటే – పరిచ్ఛేదః పదార్థోక్తిః విగ్రహో వాక్యయోజనా
ఆక్షేపశ్చ సమాధానం వ్యాఖ్యానం పఞ్చలక్షణమ్

అని నిర్వచనం. రామబ్రహ్మంగారు ఈ లక్షణాలన్నీ పాటిస్తూ ఈ నాటక వ్యాఖ్యను కూర్చారు. సంభాషణా వాక్యాలకు ప్రతిపదార్థమూ, శ్లోకాలకు ప్రతిపదార్థ తాత్పర్యాలూ, అలంకార నిరూపణం, అవసరమైన పట్టున పాత్రల పూర్వగాథా ప్రస్తావన, వ్యాకరణ విశేషాల క్లుప్త ప్రస్తావన వీరి **భవభూతి ఉత్తర రామచరితమ్** వ్యాఖ్యలో పేర్కొనదగిన అంశాలు. నాటక రచనా సంప్రదాయ విశేషాల వివరణ కూడా ఉంది. తెలుగువారై ఉండీ, సంస్కృత సాహిత్య పఠనం మీద ఆసక్తి కలవారికి, గురు ముఖతః చదవని లోటును ఈ వ్యాఖ్య తీరుస్తుంది.

పుటలు: 390 | ఇది ద్వితీయ ముద్రణ | పేపర్‌బ్యాక్